# తమాషా జానపద గేయం

ఒక తమాషా జానపద గేయం చూడండి. ఇందులో ఎవరికీ అర్థం కాని పదాలు లేవు . అన్నీ సులభమయిన వాడుక పదాలే కాని, అసలు ఈ గేయానికి అర్థం ఏమిటో ఎవరికీ తెలియదు. ఈ తమాషా జానపద గేయం పంపించిన కన్నడ మిత్రుడు హర్ష శ్రీరంగ కి ధన్యవాదాలు

కాళ్ళూ చేతులు లేని కుమ్మరులు చేసిరి మూడు భాండాలు
ఒకదానికి అంచు లేదు రెండో దానికి అడుగే లేదు
అడుగూ అంచూ లేని భాండాలలో వండారు మూడు మానికలు
ఒకటి ఉడకా లేదు రెండు మిడకా లేదు
ఉడకని మిడకని మెతుకుల కోసం వచ్చారు ముగ్గురు అతిథులు
ఒకడు మింగాలేడు ఇద్దరు నమలాలేరు
మింగని నమలని ఆ అతిథులొస్తూ తెచ్చారు మూడు వరహాలు
ఒకటి వల్లా లేదు రెండు చెల్లాలేదు
వల్లని చెల్లని వరహాలకోసం వచ్చారు ముగ్గురు చోరులు
ఒకడు కదలాలేడు ఇద్దరు మెదలాలేరు
కదలని మెదలని చోరులకోసం వచ్చిరి ముగ్గురు పోలీసులు
ఒకడు వంగాలేడు ఇద్దరు లేవాలేరు
వంగని లేవని పోలీసులు కాల్చారు మూడు తుపాకులు
ఒకటి పేలాలేదు రెండు తగలాలేదు

Keywords: tamAshA jAnapada gEyam, bhAnDAlu, kummarulu, kummari, cOruDu, pOlIsu, tupAki, atithulu



PDF created with pdfFactory trial version www.pdffactory.com